



కడెం : లక్ష్మీసాగర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు



ఖానాపూర్‌రూరల్ : రాజురాలో ప్రచారంలో పాల్గొన్న పెంబి జడ్పీటీసీ జాను బాయి



ఉట్నూర్ : ప్రచారం చేస్తున్న నాయకులు

# ఇంటింటా బీఆర్ఎస్ ప్రచారం

- జాన్సన్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని నేతల సూచన

కడెం, నవంబర్ 4 : మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం జోరందుకున్నది. ప్రజాప్రతినిధులతో పాటు, కార్యకర్తలు, మహిళలు ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు. లక్ష్మీసాగర్ గ్రామంలో ఉపసర్పంచ్ ముడికె మల్లేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖానాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి జాన్సన్‌నాయక్ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. బీఆర్ఎస్ జిల్లా నాయకుడు భూక్యా బాపురావు, నాయకులు కంతి గంగసాగర్, భూక్యా రాజేశ్ నాయక్, మహిళ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**కారు గుర్తుకు ఓటు వేయాలి**

దస్తురాబాద్, నవంబర్ 4 : అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే కారు గుర్తుకే ఓటు వేయాలని ఓటర్లను ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు కోరారు. శనివారం మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రేవోజిపేట, కొత్త పెద్దూర్, గొడిసెర్యాల, తదితర గ్రామాల్లో ప్రజాప్రతిని ధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రేవోజిపేటలో పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశా రు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలింపించాలని కోరా రు.

**భూక్యా జాన్సన్ నాయక్‌ను గెలిపిద్దాం**

ఖానాపూర్ రూరల్, నవంబర్ 4 : ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా భూక్యా జాన్సన్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీటీసీ భూక్యా జానుబాయి పేర్కొన్నారు. ఖానాపూర్ మండలం రాజురా గ్రామంలో శనివారం ఆమె పర్యటించారు. బీఆర్ఎస్ నాయకులతో కలిసి గడపగడప తిరిగి ప్రచారం నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఇటీవల ఎనగందుల స్వామి, కోలా నర్సింగంరావుల కుటుంబాలను పరామర్శించారు. చిన్నం రవి, పులివేని



ఉట్నూర్ రూరల్ : పెర్కగూడలో ప్రచారం చేస్తున్న ఏఎంసీ చైర్మన్, వైస్ ఎంపీపీ, నాయకులు

సత్యనారాయణ, చిలివేరి మల్లేశ్, పెద్దిరాజు, గుమ్ముల లింగన్న, గడ్డం శ్రీనివాస్ పాల్గొన్నారు.

**ఉట్నూర్‌లో..**


ఉట్నూర్, నవంబర్ 4 : జాన్సన్ నాయక్‌ను గెలిపించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కందుకూరి రమేశ్, ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు, వైస్ ఎంపీపీ బాలాజీ, పీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి మండల కేంద్రంలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బోయ వాడ, శాంతినగర్, ఇతర కాలనీలో ప్రతి ఇంటికి వెళ్లి బీఆర్ఎస్ పథకాలపై అవగాహన కల్పించారు. పలువురు బీఆర్ఎస్ నాయకులు సలీం, వాసు, కార్యకర్తలు ఉన్నారు. ఉట్నూర్‌లోని అంగడి బజార్‌లో నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ముందుచూపు ఉన్న నేత అని పేర్కొన్నారు. పీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్, నాయకులు ముజీబ్, ఆశన్న, వాసు, చౌకత్ తదితరులు పాల్గొన్నారు.

**రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే**

ఉట్నూర్ రూరల్, నవంబర్ 4 : ఎన్నికల తర్వాత రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరాం జదవ్, ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు, వైస్ ఎంపీపీ దావులే బాలాజీ, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని పెర్కగూడ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. లక్కారం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మర్సుకోల తిరుపతి నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. పులిమడుగు, ఉమ్రి గ్రామంలో ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు, మాజీ మండలాధ్యక్షుడు సింగారే భారత్ నాయకులతో కలిసి ప్రచారం చేశారు. అదే విధంగా హస్నాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ముమ్మరంగా ప్రచారం చేశారు. దంతన్‌పెల్లి గ్రామంలో సీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు దాసండ్ల ప్రభాకర్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు రషీద్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సెడ్మకి సీతారం, సర్పంచ్ భూమన్న, ఉప సర్పంచ్ కోల సత్తన్న, భూమన్న, సీడాం సోనేరావు, బలవంత్, ముంజం అనుదీప్, గంగేశ్వర్, పోసక్క, బబిత, దూట మహేందర్, సాజిత్ సిద్దికి, గంగరాజు, సల్గర్ రవీందర్, కాటం రమేశ్, కేంద్రే రమేశ్, బలిరాం, జాదవ్ వసంత్, న్యాను, అజయ్, నాయకులు పాల్గొన్నారు.



ఉట్నూర్ : పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ జైవంత్‌రావు



ఇంద్రవెల్లి : మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ తుకారం

**ఇంద్రవెల్లిలో..**

ఇంద్రవెల్లి, నవంబర్ 3 : బీఆర్ఎస్ నాయకులు శనివారం మండలం కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భగా మాజీ ఎంపీపీ కనక తుకారం బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి కర పత్రాలను పంచారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులకు సూచించా రు. జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ అబ్దుల్ అమ్జద్, నాయకులు కనక హన్మంత్‌రావు, వైస్ ఎంపీపీ గోపాల్‌సింగ్, ఎంపీటీసీ రాజేశ్వర్, బీఆర్ఎస్ మండల కోఆర్డినేటర్ షేక్ సుఫియాన్, నాయకులు శివాజీ, నవాబ్ ఉన్నారు.



దస్తురాబాద్ : రేవోజిపేటలో ప్రచారాన్ని నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు

## విద్యార్థులకు అత్యుత్తమ విద్యనందించాలి



డీఐఈవోను సన్మానిస్తున్న సిబ్బంది

ఉట్నూర్,నవంబర్ 4 : విద్యార్థులకు అత్యుత్తమ విద్యనందించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవీందర్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకుల హాజరు పరిశీలించారు. విద్యార్థులు హాజరు శాతం మరింత పెరుగాలని సూచించారు. అనంతరం ఆయనను శాలువాతో సత్కరించారు. ప్రిన్సిపాల్ పావని కుమారి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి జాన్సన్ పరామర్శ

ఖానాపూర్ రూరల్, నవంబర్ 4 ఖానాపూర్ మండలం సూర్జాపూర్ గ్రామానికి చెందిన బోయిని లస్మయ్య శనివారం మరణించగా వారి కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ పరామర్శించారు. భౌతిక కాయన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి పలికారు. నాయకులు ఆకుల వెంకగౌడ్, బక్కశెట్టి అశోక్, బూసి నరేందర్, బొమ్మెన ప్రవీణ్, ఎర్రన్న, రాజన్న, అనుప హరిశ్, గాజుల గంగన్న, సునీత, గ్రామస్తులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్



పట్టుబడిన బెల్లంపానకం

## గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు

ఖానాపూర్ రూరల్, నవంబర్ 4 : సోమార్‌పేట్ గ్రామ పరిధిలోని ఎర్వచింతల్‌లో ఎక్సైజ్ పోలీసులు గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఓ చోట 10 లీ, 8 లీ. గుడుంబాను, మరో చోట 900లీ, 1200లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు ఎస్ఐ రమేశ్ పేర్కొన్నారు. సిబ్బంది ముత్యం, నిరోషా, వెంకటేశ్, భాస్కర్, తేజ ఉన్నారు.